ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 05 సెప్టెంబరు, 2025 | పేజీలు :08


## హక్కుల సాధనలో ఏఐటియుసి అగ్రస్థానం




వివరాలు మొయిన్‌లో

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు



## సగం లోడ్ సరిపోదు అంటూ లారీని అడ్డుకున్న రైతులు

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం గురువారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. గత పది రోజుల నుండి యూరియా వస్తుందని నమ్మకంతో ఉండగా, లారీలో సగం లోడ్ యూరియా రావడంతో ఆగ్రహించిన రైతులు లారీని అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ ధర్నాలో పాల్గొని మాట్లాడారు. అధికారులు వ్యవహరిస్తున్న తీరును పూర్తిగా వ్యతిరేకిస్తూ, లారీలో వచ్చిన సగం లోడ్ యూరయా బస్తాలు వీర్నపల్లిలో సరిపోవని, చాట్ల తవుడు పోసి కొట్లాట పెట్టినట్లు ప్రభుత్వం తీరు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి నాట్లు వేసి నెలలు గడిచిన యూరియా సరఫరా మాత్రం రైతులకు అందని ద్రాక్షలాగా ఉందని, వెంటనే రైతాంగానికి సరిపడే యూరియా ప్రభుత్వ అధికారులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న రైతులకు పోలీస్ సిబ్బంది ఎంత చెప్పిన వినకపోవడంతో, స్థానిక తహసీల్దార్, ఎఎంసీ చైర్మన్ ధర్నా స్థలానికి చేరుకొని రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు

# రాగి జావ పంపిణీ



## మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

**ప్రజాపక్షం/ధర్మపురి:** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు రాగి జావ ఎంతో మేలు చేస్తుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఈ పానియాన్నీ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం బెల్లంతో కూడిన రాగి జావ ఉదయపు పోషణ కార్యక్రమాన్ని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాగి జావ కార్యక్రమం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభం కాగా 40శాతం ప్రభుత్వం, 60శాతం ట్రస్ట్ భరిస్తుందని తెలిపారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే 50వేల మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో రాగి జావ పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం వన మహత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధూసూధన్, జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, ఎంఈవో సీతాలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, పాఠశాల హెచ్ఎం పెండ్యాల మహేందర్, ట్రస్ట్ ప్రతినిధులు పి.వి. ఆర్.కే శాస్త్రి, నరేష్, మహదేవ్, కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు ఎస్. దినేష్, చీపిరిశెట్టి రాజేష్, సుముఖ్, రాందేని మొగిలి పాల్గొన్నారు.

## 10 లోపు టాస్క్ కోర్సులలో

# యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సెప్టెంబర్ 10 లోపు టాస్క్ కోర్సులలో యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో టాస్క్, జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ, ఇంజనీరింగ్, వివిధ వృత్తి నేర్పిన కోర్సులు పూర్తి చేసిన వారిలో ప్రస్తుతం 30 శాతం అభ్యర్థులకే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని కనీసం 60 నుంచి 65 శాతానికి పెంచడమే లక్ష్యంగా టాస్క్, టీ హబ్, టీ వర్క్స్ వంటి వివిధ సంస్థలు పని చేస్తున్నాయని అన్నారు. టాస్క్ , జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో 2023–2024 & 2024–2025 విద్య సంవత్సరంలో డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు టెలి పెర్ఫార్మెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కల్పించబడునని,యువతకు ఉపాధి అవకాశాలు లభించేందుకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఇతర నైపుణ్య శిక్షణ 15 రోజుల పాటు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ తర్వాత అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ పూర్తి చేసిన అభ్యర్థులకు వివిధ నైపుణ్య కోర్సులలో ఉచితంగా శిక్షణ అందించడం జరుగుతుందని, సెప్టెంబర్ 10 లోపు ఆసక్తి గల యువత తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ నందు శిక్షణ పొందిన అనేక మంది అభ్యర్థులకు 3 నుంచి 7 లక్షల రూపాయల ప్యాకేజీ లతో మల్టీ నేషనల్ కంపెనీలలో ఉపాధి లభించిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ ప్రతినిధులు ప్రదీప్ రెడ్డి ప్రోగ్రామ్ మేనేజర్,సుధీర్ మరియు టెలిపర్ఫోన్స్ కంపెనీ ప్రతినిధులు గీతు చక్రబర్తి వైస్ ప్రెసిడెంట్ , అతుల్ శర్మ సీనియర్ డైరెక్టర్ ,జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు , మేనేజర్ గంగ ప్రసాద్, కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన బీమా వారోత్సవాలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జాతీయ బీమా సంస్థ ఎల్‌ఐసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా జరిగిన బీమా వారోత్సవాలు గురువారం ముగిశాయి. ముగింపు సమావేశంలో ఎల్‌ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు ఉద్యోగులు, అధికారులు, ఏజెంట్లు ఒక జట్టుగా ఏర్పడి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారని అభినందించారు. తొలి రోజు డా.విజయలక్ష్మి ముఖ్య అతిథిగా రావడం మన్ ఎల్‌ఐసికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం విశేషమని తెలిపారు. రెండవ రోజు అంబేద్కర్ స్టేడియంలో మెడికల్ క్యాంపు నిర్వహణకు మెడికవర్ హాస్పిటల్ సహకరించారని కృతజ్ఞతలు తెలిపారు. అదే రోజు సాయంత్రం 300 మంది అధికారులు, ఉద్యోగులు , ఏజెంట్లు కరీంనగర్ ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకర్షించిందని తెలిపారు. ఉద్యోగులకు నిర్వహించిన పోటీలలో ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేశారని అభినందనలు తెలిపారు. కార్యక్రమాలన్నీ విజయవంతం అయ్యేలా కృషి చేసిన వివిధ కమిటీల సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ముగింపు కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, డివిజనల్ మేనేజర్లు నారాయణ, స్రవంతి, రఘుతో పాటు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




## కొత్తపల్లి-హుస్నాబాద్ 4లైన్ పనులపై సమీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** కరీంనగర్(కొత్తపల్లి) హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల గుండా వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మాణం చేయాలన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాలు తొలగించడం కొత్త లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలన్నారు. హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాల పరిధిలో రోడ్డును ఆనుకుని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్అండ్‌బి ఈఈ నరసింహా చారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/మల్లాపూర్:** ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మండల కాంగ్రెస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ధర్మపురిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. మంత్రిని కలిసిన వారిలో ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, రాజేందర్ రెడ్డి, దప్పుల నర్సయ్య, రాజేష్ ఉన్నారు.

## ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ముస్తాబాద్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందస్తు జతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పదనం గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి పద్మ జ్యోష్న, జ్యోతిరాణి, శంకరయ్య, లక్ష్మణ్, యాదగిరి, రాజిరెడ్డి, ఆనందం, రవీందర్, గోవర్ధన్, బాల్ లింగం, శ్రీనివాస్, భిక్షపతి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఆకట్టుకున్నాయి. వేడుకలను పారమిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రారంభించారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మంత్ర ముగ్దులను చేశాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ అన్ని వృత్తులలోకెల్ల ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని, దేశ భవిష్యత్తును మార్చే ఒకే ఒక్క శక్తి ఉపాధ్యాయుని దేనన్నారు. మనం ఈ వృత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని, మన కర్తవ్యాన్ని గుర్తుంచుకుని అందుకు అనుగుణంగా అడుగులు వేసుకుంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి అనుభవాలు పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాధాన్యతను, విలువలను వారి మాటల్లో పంచుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లుప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేష్, ప్రాచీ, వియయం ప్రసాద్, టియస్‌వి రమణ, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, గోపికృష్ణ, శ్రీకర్, కవితా ప్రసాద్, శర్మిష్ఠ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా గీకురు రవీందర్ నియామకం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ మహాసభ కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ నియమితులయ్యారు. గురువారం ముదిరాజ్ సంఘ నాయకులు సమావేశమై శాసనమండలి డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశానుసారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం నియామక పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షునిగా నియమితులైన గీకురు రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో ముదిరాజ్ మత్స్యకారులను చైతన్యపరుస్తూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజ్‌లు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ స్థానిక సంస్థల్లో ముదిరాజ్‌ల ప్రజాప్రాతినిధ్యాన్ని పెంచుట కొరకు పని చేస్తానని పేర్కొన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తామన్నారు. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, సహకరించిన రాష్ట్ర యువత అధ్యక్షుడు పందుగ బాలు, ఏఎంసి చైర్మన్ తిరుపతి, కొలకాని నర్సయ్యతో పాటు జిల్లా సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



## దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** దళితుల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ కనీస ప్రోటోకాల్ పాటించకుండా పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణల ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని కరీంనగర్ జిల్లా దళిత, బిసి నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొరివి అరుణ్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాదాసి ప్రభాకర్, మాదిగ విద్యార్థి నాయకుడు మాతంగి రమేష్‌లు మాట్లాడుతూ దళిత బిడ్డగా ఉన్నత విద్యావంతునిగా పార్టీ అధికారంలో లేని సమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించి పార్టీని జిల్లాలో ముందుండి నడిపించిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటో లేకుండా, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తున్నారని అన్నారు. దళిత బిసిలను అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం దళితుడైనందుకు మాత్రమే డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారని, ఇది ముమ్మాటికీ దళితులను అవమాన పరచడమేనని వారు అన్నారు. ఇదే విషయమై రాజేందర్‌రావును కొంతమంది నాయకులు ప్రశ్నించగా అది నాకు సంబంధం లేదని దాటవేసే ప్రయత్నం చేశారని, కానీ రాజేందర్‌రావు కార్యాలయం నుంచే ఫ్లెక్సీలు, పోస్టర్లు బయటకు వచ్చినట్లు పూర్తి సమాచారం ఉన్నట్లుగా వారు తెలిపారు. రాజేందర్ ఆరావు తన వైఖరి మార్చుకోకపోతే ఆయన కార్యాలయాన్ని, ఇంటిని వేలాది మంది దళితులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

## వినాయక మండపంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో రాయల్ రజక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాజాల భీమేశ్వరీ జగన్ రావు, మెట్‌పల్లి మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, విడిసి అధ్యక్షులు ఎడపల్లి వెంకట స్వామి, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఎడపల్లి శ్రీనివాస్, కథలు నర్సయ్య, రాయల్ రజక యూత్ సభ్యులు ఎడపల్లి నగేష్, ఒరుగంటి మహిపాల్, ఎడపల్లి నవీన్, పాల్గొన్నారు.

## గీర్వాణి విద్యాలయంలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో గురువారం పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య ఆధ్వర్యంలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని స్మరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని, ఉపాధ్యాయులైన వారు దేశ భవిష్యత్తుకు అజ్ఞానాన్ని తొలగించడంలో పునాది లాంటి వారని పాఠశాల చైర్మన్ అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులందరినీ సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు కోడూరు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రతాప్, యోగా మాస్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## జమ్మికుంట బాలుర సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/జమ్మికుంట:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల బాలుర సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ చందన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 25 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ తదితర వ్యాధులు వ్యాపించే విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చేతుల పరిశుభ్రత హ్యాండ్ వాష్ చేసే పద్ధతులను తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని సూచించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ప్రవీణ్, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్తలు స్వప్న, సరిత తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తాం

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను అత్యధికంగా గెలుచుకుని బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో బిజెపి నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ అన్ని స్థానాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప్పుల రమేష్, గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతిరెడ్డి, ఎనగంటి మహేందర్, రావుల విజయ్ బాబు, తాళ్ల పాపిరెడ్డి, మట్ల పవన్ రెడ్డి, మద్దూరి మల్లేష్, బండ రాజ్‌కుమార్, రాజ అంకుశవలి, మోత్కూరి మహేష్, వెంకటేష్, నాగరాజు, రామకృష్ణ తదితరులున్నారు.

## తప్పుడు కథనంపై ఆరోపణ

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాలలోని సహకార సంఘాలపై గురువారం వెలువడిన ఒక దినపత్రికలో తప్పుడు కథనం ప్రచురించారని కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగ రావు ఆరోపించారు. మండల కేంద్రంలోని ప్యాక్స్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ తాను సొసైటీ పరిధిలో ఏమైన అవతవకలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఇలా తప్పుడు కథనాలు రాయడం సరికాదని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మెరుగైన సేవల్ని రైతులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అభిషేక్‌రెడ్డి, నారాయణ, గంగారాజం, శంకర్, రవి, శ్రీనివాస్. పాల్గొన్నారు.

# మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురు వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎద్యుకే షన్ అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా శాఖలో ఇటీవల వచ్చిన పదోన్నతుల కారణంగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత రాకుండా మండల పరిధిలో అవసరమైన చోట అడ్జస్ట్ మెంట్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో సింగల్ టీచర్ స్కూల్ సంఖ్య తగ్గించాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట హెల్పర్ ల ఏర్పాటు అవకాశాల పై రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిటీ ఎద్యుకేషన్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులకు అవసర మైన శిక్షణ అందించి బోధన విధానం మెరుగయ్యేలా చూడాలని అన్నారు. కాంప్లెక్స్ సమావే శాల్లో సబ్జెక్టు వారిగా సిలబస్ డిస్కస్ చేయాలని, పిల్లలు అధికంగా భాగస్వామ్యం అయ్యేలా బోధన ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా సీఈఓ నరేందర్,ఎస్ ఓ లు షేక్ ,మల్లేష్, సంబంధిత అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.



## 8న జోనల్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ లో జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ 2025 26 సంవత్సరా నికి గాను పాఠశాలల క్రీడా పోటీలు ఈనెల 8 నుండి 10 వరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8 నుండి 10 వరకు ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు తీర్మానించడం జరిగిందని 8న 14,17 సంవత్స రాల బాలికలకు ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్,9 న 14,17 సంవత్సరాల బాలురులకు ఖో ఖో,కబడ్డీ,వాలీబాల్, 10న బాల బాలికలకు అథ్లె టిక్స్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీ లలో సుల్తానాబాద్,ఓదెల,జూలపల్లి ఎలిగేడు మండలాల జట్లు పాల్గొననున్నాయని, క్రీడాకా రులు ఎలిజిబిలిటీ ఫామ్ తో హాజరుకావాలని అన్నారు.ఇతర వివరాల కోసం ఎస్ జి ఎఫ్ జోనల్ స్థాయి కార్యదర్శి పి ఈ టి దాసరి రమేష్ 9490 674 874, పి.డి టి. ప్రణయ్ సెల్ నంబర్ లో 9618336976 ను సంప్రదించాలని కోరారు.

## సమాజంలో గురువు పాత్ర అద్వితీయమైనది

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సమాజంలో గురువు పాత్ర అద్వితీయమైనది అని గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పునస్కరించుకొని గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయు లను ఘనంగా సత్కరించి సన్మానిం చారు.అందులో భాగంగా ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే ఋషి,జీవన వికా సానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృ దేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారుసమాజంలో గురువు యొక్క పాత్ర అద్వితమైనదని ప్రతి ఒక్క విద్యార్థి తమ ఉపాధ్యాయుల సూచనలు పాటించి జీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు.

## శాంతియుత వాతావరణంలో నిమజ్జనం వేడుకలు జరుపుకోవాలి



**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో గురువారం పెద్ద చెరువు వద్ద ఏర్పాటుచేసిన విఘ్నేశ్వరుని ఘాటును స్థానిక నాయకులు అధికారు లతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను పెద్దపల్లి శాస నసభ్యులు చింతకుంట విజయరమణా రావు పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ మున్సిపల్ పరిధి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విఘ్నేశ్వరుడి మండపం నిర్వాహకులు శాంతియుతంగా తమ ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వ హించాలి అన్నారు.ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రమాదాలు జరగకుండా విద్యుత్ తీగలను గమనిస్తూ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా క్రమ పద్ధ తిన చక్కటి వాతావరణం లో భజనలతో ర్యాలీలు నిర్వ హించాలని అలాగే గొడవలకు ఎవరు తావు ఇవ్వవద్దని నిర్దేశించిన సమయంలో విగ్రహాలను మండపాల నుంచి తరలించి గ్రామంలో ర్యాలీ నిర్వహించి సమీప చెరు వుకు తరలి వెళ్లి త్వరితగతిన నిమజ్జనం చేపట్టాలని సూచించారు. చెరువు కట్ట వద్ద అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ ద్వీపాల తోపాటు వైద్యము మంచినీటి సదుపాయం అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, ప్రకాష్ రావు, శ్రీనివాస్,సీఐ సుబ్బారెడ్డి, రమేష్, సంతోష్ రావు, శ్రీనివాసరావు, ప్రభాకర్, గాదాసు రవీందర్, మండల సత్యనారాయణ రెడ్డి, మూల సత్యం, వలస నీలయ్య, నోముల శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్,ఎస్సై శ్రావణ్ కుమార్,ఏఈ రాజ్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ రాజు, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా ముందుంటా



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ప్రజా సమస్యలను తీర్చ డంలో ఎల్లవేళల ముందు ఉంటానని సుల్తానాబాద్ జెడ్పి టిసి ఆశావాహ అభ్యర్థి గర్రెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పడాల అజయ్ గౌడ్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో పర్యటించారు. మద్దికుంట గ్రామంలో గౌడ సంఘం భూ సరిహద్దు సమస్య పై రెవెన్యూ అధికారులతో సమావేశమై చర్చించారు. రెండు గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలు లేకుండా త్వరితగ తిన సర్వే చేయాలని అధికారులను కోరారు. తహసీల్దార్ సర్వే నిర్వహించి బౌండరీ సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని గౌడ సంఘం నాయకులకు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర కుమార్ గౌడ్ ,కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.అనం తరం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపా లను పడాల అజయ్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు మరియు గ్రామ ప్రముఖులతో కలిసి విఘ్నేశ్వరుడి ఆశీ స్సులు పొందారు. నోముల రాజిరెడ్డి , మాజీ సర్పంచ్ విజేందర్ , గట్టేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మూల సత్యం గౌడ్, నీరుకుల్ల గ్రామ శాఖ అధ్యక్షులు కోటగిరి రమేష్ గౌడ్, రేగడి మద్దికుంట & అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాకేష్ , మల్లయ్య, మాజీ ఎంపీటీసీ మల్లయ్య , మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, మహిళా భక్తులు, భాస్కర్ గౌడ్ , యువకులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు టిఎంఎస్ కండ్లపల్లి ఉపాధ్యాయుడు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యా యుల ఎంపికలో భాగంగా జగిత్యాల జిల్లా లోని తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి పిజిటి జువాలజీ ఉపాధ్యాయులు చిలుకూరి శివకృష్ణ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయు నిగా ఎంపిక చేసింది. గత పది సంవత్సరా లుగా పెద్దపల్లి జిల్లా ధర్మారంలో పనిచేసి, సంవత్సరం క్రింద జగిత్యాల రూరల్ మండలంలోని కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయు లుగా చేరారు. శివకృష్ణ మార్గదర్శకంలో విద్యార్థులకు ఎన్నో అవార్డు రావడం జరిగింది. స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ 2022 లో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి, స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ 2023 లో టాప్ 10 లో నిలిచారు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డులలో నాలుగు సార్లు, రాష్ట్రస్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్ (ఎన్.సి.ఎస్.సి)లో ఒకసారి, రాష్ట్రస్థాయి జవహర్ లాల్ నెహ్రూ సైన్స్ అండ్ మ్యాథ్స్ ఎగ్జిబిషన్ ( ఆర్.బి.వి.పి) లో ఒకసారి విద్యార్థులు పాల్గొనేలా కృషి చేశారు.



**జాతీయ స్థాయిలో పలు కార్యక్రమా-లలో పంచుకున్న శివ కృష్ణ :** గతంలో జాతీయ స్థాయిలో హర్యానాలో జరిగిన ఇండియన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివ ల్ లో పాల్గొన్నారు. గత 11 సంవత్సరా లుగా విద్యార్థులకు సేవ చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా నన్ను ఎంపిక చేసి 5 తేదీన శిల్పకళా వేదికలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యా యునిగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ముందు ముందు మరింత విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి శాయశక్తుల కృషి చేస్తానని తెలి పారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శివకృష్ణ ను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయునిగా ఎంపిక చేసిన సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి ప్రిన్సిపాల్ సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయ బృందం శివకృష్ణ ను అభి నందించారు.

## గణనాథునికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట్ల విజయ రమణారావు గణపతి నవరాత్రులలో భాగంగా గురు వారం రోజున ఐదవ వార్డులోని టీచర్స్ కాలనీలోని వినాయకుని దర్శించుకుని టీచర్స్ కాలనీ ప్రజలు మరియు పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలు సుఖ సంతోషాలతోని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల కుమార్, లింగారావు, పిడుగు సంపత్, ఆంజనేయరావు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి మండలం మారేడుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకీ దేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. గురువారం కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో గణేష్ నవరాత్రులలో భాగంగా గణపతి దేవునికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా ముత్తారం మండలం కొర్ల కుంట గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాధుని శ్రీను బాబు దర్శ చుకొని కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరికీ, ఆయురారోగ్యాలతో జీవించాలని, పాడి పంటలతో సమృద్ధిగా పండాలని, ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిం చారు.

## ఘనంగా ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** గురువారం రోజున పెద్దపల్లి జిల్లా లోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ కేక్ కట్టింగ్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిలో భాగంగా కళా శాల అధినేత అల్లంకి శ్రీనివాస్ వారిని మరియు ప్రిన్సిపల్ గారిని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్క రించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్గా, వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భార తరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకళాశాల అధినేత అల్లంకిశ్రీనివాస్, కళాశాల ప్రిన్సి పల్ జె రవీందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలేసే అవిశ్రాంత శ్రామికుడు గురువు

**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలేసే అవిశ్రాంత శ్రామికుడు గురువు అని లైన్స్ క్లబ్ ఆఫ్ సుల్తా నాబాద్ అధ్యక్షుడు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. ఉపా ధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మండలం లోని గర్రెపల్లి గ్రామంలో గల మోడల్ స్కూల్ లో పాఠశాల ప్రిన్సి పాల్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు గురువులు ఎప్పుడు అవిశ్రాంత శ్రామికులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతిని ధులు వలస నీలయ్య, సాంబమూర్తి, సతీష్, రామకృష్ణ, లతోపాటు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపిన బిజెపి నాయకులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రోజులు గడుస్తున్న రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు .ప్రభుత్వం ఒక పక్క యూరియా కొరత ఎక్కడ లేదు అని చెబుతున్నా సరిపడినంత స్టాకు రాక రైతులు ఏదో ఒకచోట నిరసన చేస్తున్న ఘటనలు ఉన్నాము .అన్నదాతలు గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులకు యూరియా ఇవ్వడం లేదంటూ బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారని ఏఎంసీ కార్ధయాలయం ముందు ధర్నా ,రాస్తారోకో నిర్వహించారు.యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు . రైతు ధర్నా కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కట్ట మహేష్ పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ గొల్లపల్లి మండలం లో రైతులకు చెందాల్సిన యూరియా అధికార పార్టీ నాయకులకు ఇంటికి దొంగా దారిన అధికారులు పంపిస్తున్నారనీ అన్నారు. చిన్న రైతులకు యూరియా దొరకడడం లేదన్నారు. మండల పరిధిలోని రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని రోజు వారీగా ఎంత స్టాక్ యూరియా వస్తుంది ఏ దుకాణానికి ఎంత యూరియా కేటాయిస్తున్నారు మొత్తం మండలంలో స్టాక్ ఎంత ఉంది అనే వివరాలు రైతు వేదికలో సమాచారం ఉంచాలని , ఏ ఈ ఓ ల ద్వారా మండల రైతులకు సమాచారం చెరవేయలని మండల వ్యవసాయ అధికారిని కరుణ ను కోరారు. పోలీసులు వచ్చి రైతులకు నచ్చ చెప్పడంతో పాటు వ్యవసాయ అధికారి కరుణ వచ్చి యూరియా బస్తాలు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్, పట్టణ అధ్యక్షుడు సంగెం కళ్యాణ్ , తిరుపతి, రాజేష్, లక్కం సాయి కుమార్వి విధ మాల్లోని రైతులు పాల్గొన్నారు.

## కబలించిన క్యాన్సర్ భూతం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని నారయణపూర్‌కు చెందిన యువకుడిని క్యాన్సర్ వ్యాధి కబలించింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భారతం కుమార్ (36) అనే వ్యక్తి గత కొన్నికొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో భాదపడుతూ గురువారం మృతిచెందారు.బ్రతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్ళి వచ్చాడు.అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో లక్షలు ఖర్చు చేశారని కుటింబికులు అన్నారు.అతనికి భార్య భారతి ఉంది.కుటుంభంలో విషాదం నెలకొంది,అతడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.గతకొన్ని నెలలుగా పదుల సంఖ్యలో జిల్లాలో క్యాన్సర్ వ్యాధితో చనిపోవడం గమనార్హంగా మారింది.

## పౌర న్యాయసేవలకు అందుబాటులో ఉంటా..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** పౌర న్యాయసేవలకు అందుబాటులో ఉంటానని రాజన్నసిరిసిల్లా జిల్లా సామాజిక న్యాయసేవ శక్తి చైర్మెన్‌గా ఎన్నికైనందుకు మహమ్మద్ లాలబాయ్ ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ సుజాతను. పోలీసు వలయాధికారి శ్రీనివాస్ గౌడ్‌ను మర్యదపూర్వకంగా అధికారులను కలుసుకుని పరిచయించుకున్నారు. నేరాల నియంత్రణకు తనవంతుగా కృషిచేస్తానని అన్నారు. సమాజంలో జరిగే అన్యాయం, అరాచకాలు, అవినీతిపై ప్రశ్నించే గళమన్నారు.సమాజంలోని తీరుతెన్నులపై తప్పకుండా ఖండిస్తానని మీడియాతో మాట్లాడారు.లాల్ ఎన్నికైనందుకు గాను భాధ్యతలను తీసుకున్నందుకు న్యాయసేవ జిల్లా అనుముల శ్రీకాంత్ హర్షనీయమన్నారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన లాలాను పంచాయితి సెక్రటరీ సంజీవరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సురెందర్,శంకర్ ఉన్నారు.

## చెరువులపై నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలోని చెరువును నాయకులతో కలిసి గురువారం రోజున జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు పొరండ్ల గ్రామ చెరువు నిండి తూములో బండలు చెత్త ఇసుకలతో నిండి ఉండి నీళ్ళు బయటకు రాక చెరువు వెనకాల ఉన్న పొలాలు అన్ని నీట మునిగిపోయి తీవ్ర పంట నష్టం జరిగిందని తూము మరమ్మతులు చేపట్టి సేట్టర్ బిగించాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ...కేసీఆర్ ప్రభుత్వంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి రైతులను మత్స్యకారులకు సబ్బండ వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పించిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఈ అసమర్థ ముఖ్యమంత్రి గద్దె ఎక్కినప్పటి నుండి చెరువులోని తట్టెడు మట్టి కూడా తీయలేదు. అలాంటి మట్టి తీయని ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి మాట్లాడుతున్నారు అని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్ళించెందుకే కేసీఆర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, నాయకులు మహేష్ కర్నాల శీను, గొల్లపల్లి లింగన్న, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రులకు తిండి కరువాయే,కొడుకులకు పోషణ బరువాయే



**ప్రజాపక్షం/జగిత్యాల :** అమ్మ,నాన్నలకు కష్టం వచ్చింది,కన్న కొడుకులు కనికరకం లేకుండా ప్రవర్తిస్తూ,బుక్కెడు బువ్వ పెట్టకుండా వారి పోషణను మర్చిపోయిన సంఘటనజగిత్యాల జిల్లా మల్యాల మండలం కేంద్రంలో చోటు చేసుకుంది. మల్యాల పోచమ్మ వాడకు చెందిన బాలె లక్ష్మి భాయ్, గంగాధర్ దంపతులకు ఇద్దరు కొడుకులు వారిని పెంచి పెద్ద చేసి పెళ్లి ల్లు చేసి వారి బాధ్యతను నెరవేర్చుకున్నారు. వయో బారం తో ఉన్న తమ పోషణ బాధ్యతలు మర్చిపోయి వదిలేసి వెళ్లిపోవడం తో వారికి తిండి పెట్టే వాళ్ళు లేకపోవడం తో చేసేది ఏమి లేక గురువారం జగిత్యాల ఆర్ డి ఓ మధుసుదన్ కు ఫిర్యాదు చేశారు. పిర్యాదు అందుకున్న ఆర్ డి ఓ మాట్లాడుతూ వృద్ధ దంపతులకు సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ అండ్ వెలఫేర్ చట్ట రీత్యా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూస్తామని, తల్లి తండ్రులను పట్టించుకోని వారి పిల్లలు ఎంతో మంది జైలు కెళ్ళారని , కౌన్సెలింగ్ తరువాత వారి లో మార్పులు వచ్చి తల్లిదండ్రులను బాధ్యతాయుతంగా చూసుకున్న కొడుకులు ఎందరో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల మానవ హక్కుల సంస్థ ప్రతినిధి ఖాజా నయీముద్దీన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు బీడీ కార్మికుల సంఘం తెలంగాణ బీడీ, సిగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక స్తూపం నుండి తహసిల్థార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యలయాన్ని ముట్టండించారు. ఈ సందర్భంగా నాయకురాలు సూరం పద్మ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల సమయంలో 4000 రూపాయాల పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, 1000 బీడీలకు 800 రూపాయల వేతనం చెల్లించాలని, 200 బీడీల కట్టింగ్‌ను యాజమాన్యం నిలిపివేయాలని, పిఎఫ్‌తో సంబంధం లేకుండా ఫింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బీడీ కార్మికుల పిల్లలకు రావలసిన పెండింగ్ స్కాలర్‌సిఫ్‌ను విడుదల చేయాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమానికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మద్దతు ప్రకటించగా నాయకులు సురేష్, సులోచన, లాస్య, నవనీత, అన్నారం లక్ష్మి , సుజాత, రేణుక,లింబవ్వ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దొంగలుపడ్డారు..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలంలోని వెంకటాపురం గ్రామంలో చోరి జరిగింది.వెంకటసాయి చికెన్ సెంటర్ నడుపుకుంటున్న దుకాణం సెట్టర్ తెరిచిఉంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఎప్పటిలానే తాళం వేసి ఇంటికి వెళ్ళాడు.మరునాడు షాపు యజమాని తెరిచిచుద్దామని వెళ్ళగా తాళం పగులగొట్టబడి ఉన్నందున అనుమానం వచ్చి అదే గ్రామానికి చెందిన సల్వాజి వెంకటసాయి పోలీసులకు అయ్యాడు,కేసునమోదు చేసుకుని ఎస్సై రాహుల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించి మారుమూల అటవీ గ్రామాల రైతుల సమస్యలను పరిష్కరించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో యూరియా కొరత ఉందని, ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం మూలంగా పంటలకు సరిపోవడం లేదని, వాతవరణ మార్పులతో ఒక వైపు రైతులు ఇబ్బందులు పడుతుంటే, యూరియా అందించక ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియాను అందించడంలో విఫలం అయ్యాయని, రైతు ప్రభుత్వాలని గొప్పలు చేప్పే పాలకులు రైతులను ఆదుకోకపోతే దిగిపోవాలని హెచ్చరించారు. ఇప్పటికైన రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి రైతు ప్రభుత్వాలని నిరూపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజకవర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, జుట్టు సురేష్, గుడిసె భూమరాజు, ఆరేళ్ల నర్సయ్య, లంక నరేందర్ పాల్గొన్నారు.

## నడికుడ గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని నడికుడ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను నేషనల్ కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు నక్క గంగారాం ఆధ్వర్యంలో రికార్డుల తనిఖీ చేపట్టారు. పిర్యాదుదారుడు అప్పం చిన్నారెడ్డి చేసిన పిర్యాదు మేరకు 2017 నుండి 2025 సంవత్సరం వరకు గ్రామ పంచాయతీకి మంజూరు అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు సాధారణ నిధులు, ఆర్థిక లావాదేవిలు బిల్లుల తీర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం వజ్రాయుధమని యువత సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆర్‌టిఐ యాక్టివిస్ట్ చుక్క గంగారెడ్డి, ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా కార్యదర్శి పద్మ జనార్థన్, నియోజకవర్గ ఇంచార్జీ సంగెపు ముత్తు జగిత్యాల అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

## భీమాతో ధీమా

**ప్రజాపక్షం/చందుర్తి :** జీవిత భీమా బాధిత కుటుంబాలకు ధీమాగా ఉంటుందని చందుర్తి కేడిసిసి బ్యాంకు మేనేజర్ అజయ్ అన్నారు.మండలంలోని రామారావు పల్లి గ్రామానికి చెందిన గుడిసే రమేష్ (25) తమ బ్యాంకులో ఖాత తీసినప్పుడు రూపాయలు 436 తో ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన తో పాటు రూపాయలు 20 తో ప్రధాన మంత్రి సురక్ష యోజన కట్టారన్నారు.గత సంవత్సరం నవంబర్ 20 న రమేష్ వేములవాడ సమీపం లోని శాత్రాజుపల్లి లో జరిగిన ప్రమాదం లో మరణించగా అతని భార్య గౌతమి(22) కి గురువారం రూపాయలు 2 లక్షల ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన డిపాజిట్ బాండ్ ని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నర్సింహారెడ్డి చేతుల మీదుగా అందజేశామన్నారు. బాధితుడి వయస్సు 50 సంవత్సరాల లోపు కావడం తో వారికి ప్రధాన మంత్రి సురక్ష యోజన వర్తిస్తుందని తొందరలో మరో 2 లక్షల రూపాయాల డిపాజిట్ కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

**ప్రజాపక్షం /సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఎస్సై గీత గురువారం వినాయక నిమజ్జనం ప్రశాంతంగా చేసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో శోభాయాత్రలో అల్లర్లు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినాయక ఉత్సవ కమిటీలకు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్టే నిమజ్జనం కూడా క్రమబద్ధంగా, అల్లర్లు లేకుండా చేసుకోవాలని సూచించారు.

డిజెలు అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని శోభాయాత్రలతో గొడవలు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## పిఆర్‌టియుటిఎస్ మండల శాఖ ఎన్నిక

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం (పిఆర్‌టియుటిఎస్) వీర్నపల్లి మండల శాఖ ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షులుగా కనకరాజు ఎస్ఎ(ఇంగ్లీష్), ప్రధాన కార్యదర్శిగా శ్రావణ్ కుమార్ ఎస్‌జిటి (ఎంపిపిఎస్ కంచర్ల), మహిళా ఉపాధ్యాక్షురాలిగా శనిగరపు అనూష పీజీటీ (ఎకానామిక్స్) మోడల్ స్కూల్, మహిళా కార్యదర్శిగా నిమ్మనేని కవిత ఎస్ఎ (మ్యాత్స్) జెడ్‌పిపిఎస్ గర్జనపల్లి ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పిఆర్‌టియుటిఎస్ రాజన్న సిరిసిల్ల ఉపాధ్యాక్షులు షేక్ బాబు, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గరుగుల కృష్ణహరి వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వారితో పాటు పూర్ణచందర్, భగవాన్, భూమేష్, గోలి ఆనంద్, జయరాం, తిరుపతి, ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

ప్రజాపక్షం/ముత్తారం : వినాయక చవితి నుంచి తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న గణనాథులను గురువారం రాత్రి 12 గంటల తర్వాత అంగరంగ వైభవంగా నిమజ్జనం చేశారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారి వద్ద తోపాటు ఏర్పాటు చేసిన మండపం వద్ద కొలువుదీరిన గణనాథుడు కి విశేష పూజలు చేశారు. గురువారం సాయంకాలం నుండి గణనాథుడి శోభయాత్ర భజన కీర్తనలు,మహిళల కోలాటాలు, నృత్యాలు ఆటపాటలతో అంగరంగ వైభవంగా వినాయకుని శోభయాత్ర నిర్వహించారు. ముత్తారం మండల కేంద్రంలోని వినాయక మండపం నుండి అడవి శ్రీరాంపూర్ చౌరస్తా మీదుగా ఎంపీడీవో కార్యాలయం నుండి కస్తూర్బా గాంధీ పాఠశాల శివారులో వరకు శోభయాత్ర నిర్వహించి అనంతరం మానేరు వాగులో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేకంగా ముత్తారం ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇంకెంత కాలం బీఆర్ఎస్ కు దోచిపెడతారు?



ప్రజాపక్షం/కరీంనగర్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోసియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు.ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి గ్రానైట్ అసోసియేషన్ సభ్యత్వం పేరుతో 10 లక్షల నుంచి 50 లక్షల దాకా వసూలు చేశారని, ఆ సొమ్మును ఏం చేశారని,ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటికి తీస్తా అని అన్నారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ గురువారం మానకొండూరు చెరువు,చింతకుంట కాలువ వద్దకు వచ్చిన సందర్భంగా అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్‌తో పాటు మరికొందరు నాయకులు ఎదురు పడ్డారు.ప్రధాని మోదీ చైనాకు వెళ్లాక వ్యాపార సంబంధాలు మెరుగు పడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశముందని గ్రానైట్ అసోసియేషన్ నాయకులు చెప్పారు. అందుకు కేంద్ర మంత్రి సంజయ్ స్పందిస్తూ కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోడీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా బీఆర్ఎస్ పార్టీకి దోచిపెడుతున్నారని, కొందరు రాజకీయాలు చేస్తూ వ్యాపారాలు పెంచుకుంటున్నారని, మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తున్నారని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి కోట్ల రూపాయలు లంచం తీసుకున్నాడని గతంలో తనపై జరిగిన దుష్ప్రచారాన్ని వారి వద్ద ప్రస్తావించారు. ఏనాడైనా నాకు ఒక్క రూపాయి ఇచ్చారా? నేను గెలిచిన తర్వాత ఒక్కరైనా ఒక్క స్వీటు ముక్క అయినా.. కనీసం పూల బొకే అయినా ఇచ్చారా? అని ప్రశ్నించారు. నాపై ఇలాంటి దుష్ప్రచారం జరుగుతుంటే అసోసియేషన్ ఖండించలేదన్నారు. వసూలు చేసిన సొమ్ముతో సమాజానికి ఉపయోగపడే పని చేయాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేష్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. ఉదయం నుండే గణేష్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలీసులు, అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారని,గతంతో పోలిస్తే క్రేన్లు, స్విమ్మర్ల సంఖ్యను పెంచారని, పొయిన సారి జరిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మంచినీరు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా అధికారులు, పలువురు కార్పోరేటర్లు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి : సింగరేణిలో దాదాపు ముప్పై వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు వివిధ విభాగాల్లో గత పదిహేను సంవత్సరాల నుండి పని చేస్తున్నారని, వీరికి కనీస వేతనాలు, సౌకర్యాలు అమలు కావడం లేదని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం. ఎ. గౌస్ పేర్కొన్నారు.గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సెక్టార్ వన్ కమ్యూనిటీ హాల్ మరియు బి గెస్ట్ హౌస్ వద్ద కాంట్రాక్టు కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకొని అనంతరం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 10 నాలుగు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిర్ణయించి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సిఫారసులను ఆమోదించి తక్షణమే సింగరేణి లో అమలుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు తక్షణమే వేతనాలను పెంచాలని, లాభాల్లో వాటా నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించిన వాటిని ఆమోదించి అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆయన ఆరోపించారు. దీని మూలంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాల నుండి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించబోయే వాటాను నిర్ణయించి అమలు చేయాలని కోరారు.ఆగస్టు నెల నుండి డిసెంబర్ లోగా ఈ ఎస్ఐ అమలు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన యాజమాన్యం తక్షణమే ఈఎస్ఐ అమలుకు కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ కార్మికులందరికీ తప్పనిసరిగా ఏడవ తేదీలోపు వేతనాలు చెల్లించేందుకు సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు వర్కర్స్ పాల్గొన్నారు.

# హలో ముదిరాజ్ చలో కరీంనగర్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/చొప్పదండి: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ఈ నెల 10న ముదిరాజ్ ల హక్కుల సాధన సభ విజయవంతం చేయాలని, సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం చొప్పదండి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కామారెడ్డి డిక్లరేషన్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఏలోకి మార్చాలని, మత్స్యకారులకు అనుకూలంగా చట్టాలు తీసుకురావాలని, వాటిని సాధించుకోవడానికి కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చొప్పదండి మండలం నుంచి 500 మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కునచ్చల మహేందర్ ముదిరాజ్, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా వైస్ చైర్మన్ పెసరు కుమారస్వామి ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి జనవేని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కార్యదర్శి బాలంకి మల్లేష్, మోటం సంపత్, పిల్లి రవి, నిమ్మల కిషన్, పిట్టల వెంకటేష్, చొక్కల ఆశాలు, ఐలవేని నిరంజన్, గణవేణి మల్లేష్, తాటికొండ కుమార్, పురం రవి, పురం రాంచంద్రం, నూనె శేఖర్, చీకట్ల శ్రీనివాస్, తౌట్ రాజుకుమార్ తదితరులున్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



ప్రజాపక్షం/గంగాధర: గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సిఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు గ గంగాధర మండలం గర్శకుర్తి గ్రామంలో గురువారం ట్రస్ట్ చొప్పదండి నియోజవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలను 10 యూనిట్లుగా ఒక గ్రూప్ సంఘం ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గ ప్రాజెక్టు డైరెక్టర్ జోగు పాలు మాట్లాడుతూ గామ ఫౌండేషన్ ట్రస్ట్ లక్ష్యం పది మందికి ఒక సంఘంగా ఏర్పరచి ప్రతి నెల నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. ప్రతి సభ్యుడు, సభ్యురాలు వాలంటరీగా ఇచ్చే విరాళాల ద్వారా ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. సురేష్, ట్రస్టు సభ్యులు, గ్రామస్తులున్నారు.

# నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన కార్యదర్శులు

ప్రజాపక్షం/ముత్తారం : నేడు శుక్రవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ముత్తారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు పరిశీలించారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరి, ఓడేడు రాజేందర్, ముత్తారం నరేష్,ఖమ్మం పల్లి బద్రి,పారుపల్లి రవీందర్,కేషనపల్లి సంధ్య తోపాటు వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు నిమర్జనం జరిగే మానేరు వాగులను చెరువులను గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,లక్కం ప్రభాకర్ తో పాటు వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలి

ప్రజాపక్షం/ముత్తారం : వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ అన్నారు. గురువారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని వీధి వీధిన కొలువుదీరిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక పూజ కార్యక్రమంలో చంద్రమౌళి గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుల దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై బిజెపి శ్రేణుల సంబరాలు



ప్రజాపక్షం/జమ్మికుంట: జమ్మికుంటలో దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై బిజెపి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, బండి సంజయ్‌ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి హజ్రత్ నిజాముద్దీన్, హజ్రత్ నిజాముద్దీన్ నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్ నుంచి రాయపూర్ వరకు రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయని తెలిపారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, బిజెపి ఓబిసి జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు తదితరులున్నారు.

# రైతు అవగాహన సదస్సు

ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, జిల్లా డెవలప్‌మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగకరమైన విషయాలను అవగాహన కల్పించారు. అనంతరం డిఓ అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు. పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, లింగయ్య, భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో దమ్మని రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో గణపతి నవరాత్రుల సందర్భంగా నిమజ్జనం ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించుకోవాలని , అందుకు గ్రామాలలో లైటింగ్ , సానిటేషన్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు, టిఏలకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ,కారోబార్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు తగు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజిత, ఎస్సై వంశీకృష్ణ, ఎంపివో గౌరీ రమేష్, ఏపివో సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధే అతని లక్ష్యం

ప్రజాపక్షం/గంగాధర: విద్యార్థుల సమగ్రాభివృద్ధినే జీవిత ధ్యేయంగా ఎంచుకుని, దాదాపు నలభై సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో సేవలందిస్తున్న గంగాధర మండలం మధురానగర్‌లోని సురభి కాన్వెంట్ హైస్కూల్ చిప్ప వీరేశం విశేష కృషి చేసినందుకు గాను ఆయన సేవలను గుర్తిస్తూ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో డా.జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా 'గురుబ్రహ్మ అవార్డు' అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీరనర్సయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలంటే క్రమశిక్షణ తప్పనిసరి అని, చదువే ప్రపంచంలోకెల్ల ఉత్తమమైన సంపద అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిర్పూర్ టి రైల్వే స్టేషన్‌లో పిడిఎస్ బియ్యం పట్టివేత



ప్రజాపక్షం / సిర్పూర్ టి : సిర్పూర్ టి రైల్వే స్టేషన్‌లో అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న భారీగా పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 25 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా గురువారం సబ్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్, తహసీల్దార్ రహీముద్దీన్‌లు సంయుక్తంగా రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 45 పెద్ద సంచులు, 13 చిన్న సంచుల్లో నింపిన సుమారు 25 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం లభించింది. వీటి విలువ సుమారు రూ.90,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. బియ్యంతో పాటు రిజిస్ట్రేషన్ లేని టివిఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, పట్టుబడిన బియ్యాన్ని కలెక్టర్ సీ.ఎస్. గారి ఆదేశాలు వచ్చేంత వరకు ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యతోనే సమాజంలో విలువ



ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ : చదువుతోనే సమాజంలో విలువ పెరుగుతుందని ఖానాపూర్ మండల మస్కాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు అన్నారు. చదువు మీద ఇష్టంతో ఇటీవల భారీ వర్షాలకు సైతం ఖానాపూర్,బాధనకుర్తి,తర్లపాడ్,గ్రామాల నుంచి బస్సు,ఇతర ప్రైవేట్ వాహనాల్లో మస్కాపూర్ ఉన్నత పాఠశాలకు క్రమం తప్పకుండా పాఠశాల తరగతులకు హాజరవుతూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న విద్యార్థులను గురువారం హెచ్ఎం అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిహారిక,నవీగ్న,ఉమేజఫాతిమా, రహీం, చందన,గుర్నాథ్,వంశీ,రిషిత,నివేదిత,చంద్రకాంత్, సాయిశ్రీ, వందన, వర్షిత్, సందిత, ప్రజ్ఞశ్యలకు ప్రోత్సాహకంగా నోట్ బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.హెచ్ఎం మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో విలువ అన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఇష్టంతో చదవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను నైపుణ్యాలు అభివృద్ధి చేయాలి



ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్: నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ నందు గల ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించారు. ఆయన మొదటగా ప్రాథమిక పాఠశాల కొండాపూర్ నందు విద్యార్థులలో తొలిమెట్టు కౌశలాలను పరిశీలించారు.అదేవిధంగా ఉన్నత పాఠశాల కొండాపూర్ నందు పదవ తరగతి విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థుల ప్రగతిని పరిశీలించారు.10వ తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే పరీక్షలకు సన్నద్ధం కావాలని,ఖచ్చితమైన సమయసారిణి ఏర్పరచుకొని,ప్రత్యేక ప్రణాళికతో అభ్యాసం కొనసాగించాలని సూచించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కొరతకు కేంద్రం వివక్షే కారణం



ప్రజాపక్షం / తాండూర్ : రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షే కారణమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. ఈసా ఆరోపించారు. గురువారం మండల ఐబి కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిజెపి అధికారంలో లేని రాష్ట్రాలను చిన్నచూపు చూస్తోందని వారు విమర్శించారు. ఇందులో భాగంగానే తెలంగాణకు సరిపడా యూరియాను సరఫరా చేయకుండా కృత్రిమ కొరతను సృష్టించి, ఆ నెపాన్ని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపడం సిగ్గుమాలిన చర్య అని ధ్వజమెత్తారు. రైతులకు ఈ సమయంలోనే యూరియా వాడకం అత్యవసరమని, అవసరం లేని సమయంలో కేంద్రం సరఫరా చేస్తే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతపై బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని, రెండు పార్టీల మధ్య చీకటి ఒప్పందం కారణంగానే రాష్ట్రంలో ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు యూరియా సరఫరా చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ఇప్పుడు కూడా అదేనని, మరి అప్పుడు లేని కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలతో పాటు ఇతర హామీలను కూడా అమలు పరుస్తూ ప్రజాపాలన కొనసాగిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సల్పాజి మహేందర్ రావు, గట్టు మురళీధర్ రావు, సిరంగి శంకర్, సాలిగామ బానయ్య పాల్గొన్నారు.

## సమున్నత సేవకు వీడ్కోలు ..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : విద్యార్థులకు గణిత శాస్త్రంలో లోతైన అవగాహన కల్పించి,వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయుడు ఎ.మునిందర్ రాజుకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల(ఈద్గాం)లో ఘన వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.ఆయన గణిత ఉపాధ్యాయునిగా తన పదవి నుంచి పదోన్నతి పొంది, చించోలి బి పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఈ అభినందన కార్యక్రమం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.నీరజారాణి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ఆయన సేవలను ప్రశంసిస్తూ,తమ కృతజ్ఞతను వ్యక్తం చేశారు.అదే వేదికపై,పాఠశాలకు నూతనంగా గణిత ఉపాధ్యాయురాలిగా పదోన్నతి పొందిన శ్రీజను సిబ్బంది.విద్యార్థులు సాదరంగా ఆహ్వానించి,ఆమెకు స్వాగత సన్మానం చేశారు.ఈ కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మారుస్తూ,మునిందర్ రాజు,ఆయన సతీమణి నిర్మలా దేవి(ఎంపీపీఎస్,జామ్ సారంగాపూర్ మండల్ ఉపాధ్యాయురాలు),మధ్యాహ్న భోజన సిబ్బంది గంగవ్వ,మల్లమ్మ,నర్సవ్వ,స్వావెంజర్ రాజమ్మకు విలువైన చీరలను బహుకరించారు.విద్యార్థులకు నిరంతరంగా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న వారి నిస్వార్థ సేవకు గుర్తింపుగా,వారిపై ఉన్న గౌరవంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మనిందర్ రాజు 2009 నుండి 2015 వరకు,మళ్లీ 2024 జూన్ నుండి 2025 ఆగస్టు వరకు ఈద్గాం పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసి ఎందరో విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేశారు.ఈ వీడ్కోలు సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మోహన్ రావు,బి.వెంకటేశ్వర్ రావు, సిద్ధిఖీ,కృష్ణకుమార్, రాజు, వివేక్, స్వాతి, ఉజ్వల, శ్రీజ తదితరులు పాల్గొనారు. మునిందర్ రాజు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పర్యటన సక్సెస్

ప్రజాపక్షం/దిలావర్పూర్ : నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.గురువారం నాడు దిలావర్‌పూర్ మండలంలోనివలు గ్రామాలలో పర్యటించి,కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు.

### సిర్గాపూర్ గ్రామంలో శంకుస్థాపనలు..

దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో రూ.35 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలలో నూతన సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలోని కురుమ సంఘం భవనానికి భూమి పూజ చేసి,నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### సాంగ్విలో అభివృద్ధి పనులు

అనంతరం సాంగ్వి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే, రూ.3 కోట్ల నిధులతో సాంగ్వి గ్రామం నుండి సోన్ మండలం సిద్ధలకుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే,రూ.20 లక్షల నిధులతో నూతన పీహెచ్‌సీ హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు.

### బన్సపల్లి,సముందర్‌పల్లిలలో సిసిరోడ్లు

బన్సపల్లి గ్రామంలో రూ.35 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మాజీ నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్,తాజా మాజీ జెడ్పీటీసీ తక్కల రమణరెడ్డి,నాయకులు ముత్యం రెడ్డి, సత్యం,చంద్రకాంత్,వీరేష్ ఉన్నారు.

## గని కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కె 5 గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఐఎన్‌టియుసి నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈ యూనియన్ సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో బాయి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటిలేషన్ లేకపోవడం, ట్రాక్ లైన్ నిర్వహణ లోపించడం వంటి అనేక సమస్యల వల్ల కార్మికులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా 21వ లెవెల్ 5 సీమ్‌లో సరైన గాలి సరఫరా లేకపోవడం వల్ల కార్మికులు అస్వస్థతకు గురవుతున్నారని, ఇటీవలే నైట్ షిఫ్ట్‌లో ఒక కార్మికుడు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని వివరించారు. అలాగే, పైకప్పు షీటింగ్ శిథిలమవడం వల్ల వర్షాల సమయంలో నీరు చేరి, బ్యాంక్ హెడ్ వద్ద బురదమయంగా మారిందని, దీనివల్ల టబ్బులు నెట్టేటప్పుడు కార్మికులు జారిపడి గాయపడుతున్నారని తెలిపారు. సమస్యలపై గని యాజమాన్యంతో చర్చించగా, వారు సానుకూలంగా స్పందించి, తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గరిగే స్వామి, తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, మల్లారెడ్డి, శ్రీనివాస రావు, నంబయ్య, మోతే రవి, రాజేందర్, మహేందర్ రెడ్డి, పెద్ది రాజు, మల్లేష్, యాదగిరి, సంతోష్, నరేష్, మచ్చ రమేష్, సిద్ధి లింగయ్య, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## నవీన పంచాయతీ భవనానికి శంకుస్థాపన



ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : మండలంలోని పోతేపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు శంకుస్థాపన గురువారం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల అంచనాతో ఈ భవనం మంజూరైందని, దీని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాకేష్, భాజపా మండల అధ్యక్షులు రాజేశ్వర్, ఒబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి అన్నం గణపతి, నాయకులు నగేష్, ప్రభాకర్, అనంత గోపాల్, దామోదర్, అంజన్న, రామయ్య, నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిజెపిలోకి చేరిక

ప్రజాపక్షం/బైంసా : కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలోకి ఎమ్మెల్యే పవర్ రామారావ్ సమక్షంలో వందమందికి పైగా కార్యకర్తలు బిజెపిలో చేరారు.సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి ఆత్మ స్వరూప్ సమక్షంలో ఈ చేరిక జరిగింది.ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాను బిజెపిలో చేరినట్లు వెల్లడించారు.రామ్ టెక్,మచ్చల్,ముద్గల్,సరస్వతి నగర్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలంతా కాషాయం గూటికి చేరారు.

## పెండింగ్ బిల్లులకు మోక్షం

ప్రజాపక్షం/బైంసా : దేవాదాయ శాఖలో డిప్యూటీ ఇంజనీరింగ్ పోస్ట్ గత సంవత్సర కాలంగా లేకపోవడంతో ఆలయాల నిర్మాణం పూర్తయినప్పటికీ బిల్లుల మంజూరు కు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.ఈ సమస్యను ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్ పలుమార్లు మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం దేవదాయ శాఖ ఇంచార్జి డి.ఇ.గా తుకారాం ను నియమించింది.దీంతో సమస్యను పరిష్కరించి నట్లయింది.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డి.ఇ గా నియమితులైన తుకారాం ఎమ్మెల్యే పవర్ రామారావ్ పటేల్ తో మర్యాదపూర్వక భేటీ అయ్యారు.సమస్యను పరిష్కరించినందుకు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# పండుగలు ప్రశాంతంగా నిర్వహించాలి

## ఎసిపి ప్రకాష్, వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం / మంచిర్యాల :** పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంచిర్యాల ఎసిపి ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డులో అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి ఎసిపిలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలను ఆధ్యాత్మికంగాజరుపుకోవాలన్నారు. ప్రజలు ఐక్యతతో వినాయక చవితి నవరాత్రోత్సవాలను, నిమజ్జనోత్సవాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సామాజిక సేవలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, ఇతర డైరెక్టర్‌లు, సిఐ, ఎస్ఐలున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ‘ఏక్ పేడ్ మా కే నామ్ ’




**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పాత)లో గురువారం ‘ఏక్ పేడ్ మాకే నామ్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ కోట ప్రసాద్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎంపిడిఒ మొక్కను నాటారు. ప్రతీ ఒక్కరు మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల పాత్ర గురించి విద్యార్థులకు వివరించి చెప్పారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మోనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దేవాజి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుబ్రహ్మ పురస్కారం



**ప్రజాపక్షం/ఎడపల్లి:** పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో శ్రీనివాస్ రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు ప్రధానోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఐఎఎస్ అధికారి అయిన డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ వేడుకలో ఎడపల్లి శ్రీ మాధవి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కి గురుబ్రహ్మ పురస్కారాన్ని అందచేసి సత్కరించారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రధానం చేశారు. సురేష్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్పూర్తినిస్తూ, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని డా.జయప్రకాష్ నారాయణ్ ప్రశంసించారు.ఫౌండేషన్ సభ్యులు సురేష్ కి పురస్కారం లభించడం పట్ల ఎడపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి



**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ :** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకొని భవష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి విద్యార్థులకు సూచించారు. పోలీసు మిత్రలో భాగంగా గురువారం కాగజ్‌నగర్ మండలం గన్నారం గిరిజన సంక్షేమ నివాస పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్‌గాం ఎస్ఐ కళ్యాణతో కలిసి విద్యార్థులకు 50 అట్లస్, 10 ఆక్స్‌ఫర్డ్ పుస్తకాలను అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి చదువే పునాది అని, విద్యార్థులు కష్టపడి చదివి తమ కెరీర్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. విద్యార్థులను విద్యలో ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌లో విజయవంతం కావాలని వారికి మార్గదర్శనం చేశారు.

# వినాయక శోభాయాత్రకు ఏర్పాట్లు పూర్తి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేశుని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రోజున దర్శించుకున్నారు.గణేశుని వద్ద ప్రత్యేక పూజలు చేశారు.గణేస్ మండప నిర్వహకులు కలెక్టర్ ను శాలువాతో సన్మానించి,మెమొంటోలను అందజేశారు.పూజారులు తీర్థ ప్రసాధాలను అందజేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,నిర్మల్ పట్టణంలో వినాయక శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.వినాయకుని నిమజ్జనం సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. అనంతరం సమీపంలో గల రాధాకృష్ణ మందిరంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,తాసిల్దార్ రాజు,ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్రకు బందోబస్తు

## పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి

**నిజామాబాద్ అర్బన్ :** గణేష్ శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ డివిజన్‌లలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసినట్లు, 1300 మంది సిబ్బంది, డ్రోన్లు, 200 సిసి కెమెరాలతో శోభాయాత్ర ఆద్యంతం అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని నగర పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. గురువారం పోలీసు కమిషనర్ కార్యాలయం నుండి గణేస్ శోభాయాత్రపై ప్రకటన విడుదల చేశారు. ప్రజలు గణేష్ నిమజ్జనోత్సవ శోభాయాత్రను శాంతియుతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీసు సిబ్బందితోపాటు ఎక్సైజ్ శాఖ, ఫారెస్టు శాఖ, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ మొదలగు వారితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శోభాయాత్రలో నిమజ్జన ఊరేగింపులో శాంతియుతంగా పాల్గొనాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపించినపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ నియమాలు అందరు పాటించాలని, ఆడియో సిస్టమ్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించాలని సూచించారు. డిజెలు పూర్తిగా నిషేదమని, ఎటువంటి పుకార్లు నమ్మవద్దన్నారు.

# ఇందిరమ్మ యాప్‌లో లబ్ధిదారుల ఫొటోలు నమోదు



**ప్రజాపక్షం / ఎన్‌జడ్‌బియు:** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు ప్రభుత్వం చేకూర్చే ఆర్థిక లబ్దిని త్వరగా పొందుటకు వీలుగా ఇందిరమ్మ ఆప్‌లో లబ్దిదారులు నేరుగా పథకానికి సంబందించిన నాలుగు దశలను ఫోటోలో అప్‌లోడ్ చేసే సదవకాశాన్ని కల్పించిందని నిజామాబాద్ మునిసిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. గురువారం కమిషనర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అధికారుల సమావేశం నిర్వహించి ప్రభుత్వం కల్పించిన సూచనలు తదితర విషయాలను చర్చించడం జరిగింది. ఇదివరలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి మునిసిపల్ అధికారులు నాలుగు దశల్లో ఉన్నటువంటి బేస్మెంట్, గోడలు, స్లాబు, పూర్తి నిర్మాణం, ఈ నాలుగు దశల్లో ఆయా దశల వారిగా లబ్దిదారుల అకౌంటుకు డబ్బు విడుదల చేసేది. మునిసిపల్ నోడల్ అధికారులే ఫోటోలు తీసి అప్‌లోడ్ చేసే విధానంలో కొంత ఆలస్యం జరగడం వల్ల లబ్దిదారులు ఇండ్ల నిర్మాణంలో ఆలస్యంగా గురవుతున్నారని గ్రహించిన ప్రభుత్వం సదవకాశాన్ని కల్పించడం జరిగిందని దీని వల్ల లబ్దిదారులు తమ ఇందిరమ్మ పథకానికి సంబంధించిన ఆయా దశలను వారి నేరుగా ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయడం వల్ల వారి అకౌంట్‌లో డబ్బు జమ అవ్వటానికి అవకాశం అవుతుందని తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ప్రజాపక్షం/ తాండూర్ :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున నుపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి గురువారం తంగళ్లపల్లి హైస్కూల్లో ఘనంగా సన్మానించినట్లు మండల విద్యాధికారి మల్లేశం తెలిపారు. తాండూర్ మండలంలోని మండల ప్రాథమిక పాఠశాల రేచిని ప్రధానోపాధ్యాయురాలు భాష జయప్రద, మండల ప్రాథమిక పాఠశాల కొత్తపిల్ల హెచ్ఎం స్వరూప, జిల్లా పరిషత్ హై స్కూల్ అచలాపూర్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు దేవదాస్, జిల్లా పరిషత్ హైస్కూల్ తాండూర్ సీనియర్ ఉపాధ్యాయురాలు అతా, సోషల్ స్టడీస్ జిల్లా పరిషత్ హైస్కూల్ రేచిని నాగరాణి, ఎస్ఎస్ సోషల్ స్టడీస్ కేజీబివి తాండూర్‌ల సిఆర్‌టి సుధారాణి, జిల్లా పరిషత్ హై స్కూల్ తంగళ్లల్లి ఎం నరేందర్‌లనుసన్మానించినట్లు తెలిపారు. అదే విధంగా టిఎల్ఎం మేళలో ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుదుర్గంశ్రీనివాస్, ఇన్చార్జి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి. ఉమాదేవి, ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల వాయిదా

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** సెప్టెంబర్ ఐదు,జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లాలో నిర్వహించు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం వాయిదా వేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.భోజన్న ఒక ప్రకటనలో తెలిపారు.సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ప్రభుత్వ సెలవు దినము కావడం,తదుపరి వినాయక నిమజ్జనోత్సవాలు నిర్వహించు కారణంగా జిల్లాలో సెప్టెంబర్ ఐదున ప్రధానం చేయు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానిత్సవ కార్యక్రమం వాయిదా వేయడం జరిగింది.తదుపరి అవార్డుల ప్రధానోతకఽవం జరుపు తేదీలను త్వరలో ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైనదని జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ అన్నారు.గురువారం నిర్మల్ లోని సోమవార్‌పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గురువులు జ్ఞానాన్ని ప్రసాదిస్తారని అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడంలో గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని,తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం,సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలతో నివాళులర్పించి,ఆయన దేశానికి,విద్యారంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులు అందజేశారు.

# నూతన డిఇఒ భోజన్నకు సన్మానం

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దర్శనం భోజన్నను ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రాస్మా),సభ్యులు ఘనంగా సన్మానించారు.గురువారం నాడు డీఈవో కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్మా నాయకులు మాట్లాడుతూ,జిల్లాలో ప్రైవేట్ పాఠవాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల నిర్వహణ,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై తాము కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.నూతన డీఈవో భోజన్న కూడా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,నిర్మల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్బాస్,నిర్మల్ టౌన్,ప్రెసిడెంట్ శ్రీధర్,టౌన్ సెక్రటరీ శ్యామ్,జిల్లా ట్రస్మా సభ్యులు ఎల్లయ్య జయరాజ్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వత్రా ఘనంగా వినాయకునికి పూజలు.. అన్నదానాలు..



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వినాయక చవితి వేడుకల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వినాయకునికి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేదబ్రాహ్మణులచే సాంప్రదాయబద్ధంగా పూజాధికాలు జరిపించి అన్నదానం నిర్వహించారు. రోజువారిగా వివిధ శాఖల ఆధ్వర్యంలో వినాయకునికి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపిస్తున్నారు. గురువారం పూజలో జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కలెక్టరేట్ ఎఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నందిపేట్‌లో ప్రశాంతంగా నిమజ్జనం



**నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో గురువారం చాలా గణేష్ మండలీల్లో అన్నదాన సత్రం జరిగాయి. ఫ్రెండ్స్ యూత్ మండలి వారు, వెల్మల్ గ్రామంలో వినాయక నిమజ్జన ఉత్సవంలో భాగంగా 40 వరకు గణనాథులు, పెద్ద గణనాథులు శోభాయాత్ర నిర్వహించి ప్రశాంతంగా నిమజ్జనం చేశారు.

**నందిపేట్ :** డొంకేశ్వర్ మండల కేంద్రంలో శ్రీ సత్య గణపతి సేవా కమిటి ఆధ్వర్యంలో ఐదు లక్షలు ఖర్చు చేసి సత్య గణపతికి బంగారు వర్ణ రథం చేయించారు. ఈ నెల 6 న కర్ర గణపతి శోభాయాత్ర నిర్వహించి భద్రపరుస్తారు. ఈ కర్ర గణపతిని ఎనిమిది సంవత్సరాల క్రితం సర్వసమాజ్ వారు చందాలు చేసి వివిధ రకాల కర్రలతో చేయించారు. ప్రతిరోజు అన్నదానం చేస్తున్నారు.

## ''రామసేతు'' రూపంలో గణనాథుడు

**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** కాగజ్‌నగర్ మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. వీధి వీధి అంతా వినాయక మండలాలు, భక్తుల సందడి, దేవుడిపై చూపే భక్తి విరాజిల్లుతున్నాయి. ఇందులో భాగంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన గౌత్రే విక్రమ్ బంకమట్టితో, సహజ సిద్ధంగా లభించే రంగులతో తయారు చేసిన రామాయణంలో ఒక భాగమైన '' రామ సేతు'' ఆకారంలో ఉన్న వినాయక విగ్రహం అందరిని ఆకట్టుకుంటుంది. ఈ గణపతి విగ్రహం వినూత్నంగా ఉండటంతో అందరి దృష్టికి ఆకర్షిస్తుంది. ఈ విగ్రహం ప్రత్యేకత ఏంటంటే హనుమంతుడి భుజంపై గణనాథుడి విగ్రహం, సముంద్రంపై రాళ్లతో వంతెన నిర్మింస్తున్నట్లు వారణ సైన్యంతో విగ్రహాలు ప్రత్యేకంగా భక్తులను ఆకర్షితులను చేస్తున్నాయి. ఈ వినూత్న విగ్రహాన్ని చేసేందుకు ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. ప్రతీ సంవత్సరం ఏదో ఒక రూపంలో భక్తులకు ఆకట్టుకునేలా విగ్రహాలు తయారు చేస్తున్న గౌత్రే విక్రమ్‌ను ప్రతిభను పలువురు అభినందిస్తున్నారు.

**ప్రజాపక్షం/మాక్లూర్:** మండలంలోని ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద నిత్యన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. చిక్లీ, గుంజిలి గ్రామాల్లో ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ప్రారంభమైన ఈ సేవలో భక్తులకు ప్రసాదంగా అన్నదానం వితరణ చేయటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. స్థానిక యువకులు సమన్వయంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్రలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని పలు గ్రామాలలో గురువారం గణనాథుని నిమజ్జన శోభాయాత్ర శోభాయమానంగా కొనసాగింది. నిమజ్జనం సందర్భంగా రథాలను పూలమాలలతో, లైట్లతో ఆకర్షణీయంగా అలంకరించారు. గ్రామాలలోని వీధుల గుండా తిరుగుతూ నిమజ్జన భోభాయాత్ర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు జాన్కంపేట్, ఏఆర్పి క్యాంప్, పోచారం, దుబ్బతండా, ఎడపల్లి, నయాబాది, జంలం, బ్రహ్మణపల్లి, అంబం, ధర్మారం, వడ్డేపల్లి తదితర గ్రామాలలో వినాయక నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల వద్ద లడ్డూ వేలం పాటలో భక్తులు పోటీ పడి లడ్డులను దక్కించుకున్నారు. వినాయక నిమజ్జనం రథాల ముందు యువకులు, పిల్లలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ముత్యాల రమ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం మొదలైన శోభాయాత్ర శుక్రవారం ఉదయం వరకు కొనసాగింది. ఆయా గ్రామాల లోని చెరువుల్లో గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు భారీగా పాల్గొన్నారు.

## ముసలమ్మ చెరువులో గణనాథుల నిమజ్జనం

**ప్రజాపక్షం/మోర్తాడ్:**నిజామాబాద్‌జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్, దోన్‌పాల్, సుంకెట్, పాలెం, తిమ్మాపూర్, శెట్పల్లి, ధర్మోరా, దొన్కల్, గాండ్లపేట్ తదితర గ్రామాలలో ప్రతిష్టించిన గణనాథులను గురువారం ఉదయం నుంచి ఆయా గ్రామాలలోని చెరువులలో నిమజ్జనం చేయడానికి ప్రజలు భక్తితో గణనాథులను ఆయా గ్రామాల లోని వీధుల గుండా ఉరేగింపు చేస్తూ తీసుకెళ్లారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ప్రతిష్టించిన అనేక గణనాథులను భక్తిశ్రద్ధలతో ఉదయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బాజా భజంత్రీలతో భక్తి గేయాలు ఆలపిస్తూ గణనాథులం తీసుకెళ్లి మోర్తాడ్ గ్రామంలోని అతిపెద్ద చెరువు అయినా ముసలమ్మ చెరువులో గణనాథులను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాలలో గణనాథుల నిమగ్నం సమయంలో అల్లర్లు జరగకుండా ఆయా గ్రామాల్లో ముందస్తుగా మోర్తాడ్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## బిజెపిలో టికెట్లు నిర్ణయించేది కోర్ కమిటీనే..



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లాలో బీజేపీ చాలా బలంగా తయారైంది. స్థానిక ఎన్నికలు ఈనెల చివరినాటికి జరిగే అవకాశమున్నందున దానికి తగ్గట్లే బీజేపీలో టికెట్ల కోసం భారీగా డిమాండ్ కూడా పెరిగిందని చెప్పాలి. కాగా కొంతమంది జడ్పీటీసీ, ఎంపీటీసీ కౌన్సిలర్లు, కార్పోరేటర్లుగా పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావహులు ఎవరికి వారే తమ నియోజకవర్గ నాయకుల దగ్గర టికెట్ ఇప్పించాలని చక్కర్లు కొడుతున్నట్లు సమాచారం. దానికి తగ్గట్లే కొంతమంది నాయకులు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న తమతమ అనుచరులకు టికెట్లు ఇప్పిస్తామని హామీనిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. తీరా ఈ వ్యవహారం అంతా పార్టీ పెద్దల చెవిలో పడిందట. క్రమశిక్షణకు మారుపేరైన బీజేపీలో టికెట్ల ఎంపిక ప్రక్రియ ఏ ఒక్క నాయకుడికి లేదని వారు స్పష్టంగా చెప్పేశారట. వ్యక్తిగతంగా ఎవరికి కూడా టికెట్లు ఇచ్చే అధికారం బీజేపీలో లేదని జిల్లా కోర్ కమిటీ ఆశావాహుల జాబితా తయారు చేస్తుందని దానికనుగుణంగానే రాష్ట్ర అధ్యక్షుని నిర్ణయం మేరకే టికెట్లు దక్కుతాయని జిల్లాకు చెందిన బీజేపీ ముఖ్య నేతలు చెబుతున్నారు. దీంతో ఈ టికెట్ నీకే అని అభయమిచ్చిన కొన్ని నియోజకవర్గాల నేతల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇకనైనా ఆశావహులు నియోజకవర్గాల నాయకుల వద్దకు తిరిగి సమయం వృథా చేసుకునే బదులు క్షేత్రస్థాయిలో పని చేసి కోర్ కమిటీ దృష్టిని ఆకర్షిస్తే తప్ప టికెట్లు రావని చెప్పకనే చెబుతున్నారు. గ్రమ, మండల స్థాయిలోని చోట మెట నాయకులు ఈ విషయాన్ని ఎలా తీసుకున్నారో వేచి చూడాలి.

## విశేష కృషి చేసిన ఉపాధ్యాయులకు సత్కారం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను సత్కరించేందుకు శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గురు బ్రహ్మ అవార్డును ఈ సంవత్సరం నిర్మల్‌లోని వశిష్ట హై స్కూల్ ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవికి ప్రదానం చేశారు.గురువారం నాడు హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు.గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో ఆమె చేసిన అపారమైన కృషిని,విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమె పడిన శ్రమను గుర్తించిన ఫౌండేషన్,ఈ అవార్డుకు ఆమెను ఎంపిక చేసింది.విద్యా బోధనలో ఆమెకున్న నైపుణ్యం,ఆధునిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో ఆమె చూపించిన ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి మాధవి మాట్లాడుతూ,ఈఅ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో విద్యారంగానికి మరింత సేవ చేస్తానని పేర్కొన్నారు.తన పాఠశాలలోని విద్యార్థులు,ఉపాధ్యాయులు,యాజమాన్యం సహకారమే ఈ అవార్డుకు కారణమని ఆమె అన్నారు.కార్యక్రమానికి హాజరైన పలువురు విద్యావేత్తలు,ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో నిమజ్జనం



**ప్రజాపక్షం/తానూర్ :**మండల కేంద్రంతో పాటు పాలు గ్రామాలలో వినాయక నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి,వేడుకలను ప్రజలు యువత,మహిళలు,భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.గురువారం వినాయక మండపంలో నిర్వాహకులచే ప్రత్యేక పూజలు,చేసి,వినాయక మండపం వద్ద లడ్డు వేలం పాటను నిర్వహించారు.సాయంత్రం 5 గంటలకు గ్రామాలలో ప్రధాన వీధుల గుండా మేళతాళాలు,డీజేలతో,ఉరేగింపు నిర్వహించారు.పండుగ వాతావరణం నెలకొంది. ఎస్ఐలు షేక్ జుబేర్,హనుమాన్లు,పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు వారు తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్యలో 202526 సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు పొందేందుకు ఈనెల 12 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా డిగ్రీ బిఎ, బికాం, బిఎస్సీలలో ప్రవేశం పొందే అవకాశం కలదని కళాశాల సమన్వయకర్త డాక్టర్ బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డిగ్రీ పట్టా పొందాలని తెలిపారు. వివరాలకు9848581970, 7382929801లను సంప్రదించాలన్నారు.

## ధర్పల్లిలో 17మందికి కంటి పరీక్షలు

**ప్రజాపక్షం/ధర్పల్లి :** జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ రాజశ్రీ ఆదేశాల మేరకు ధర్పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో 17 మందికి గురువారం కంటి పరీక్షలు నిర్వహించగా 14 మందికి మోతిబిందు ఆపరేషన్లకు, ఒకరికి చిన్న ఆపరేషన్ కోసం లయన్స్ కంటి ఆస్పత్రి ఆర్మూర్‌కు తరలించామని వైద్యులు సుశాంత్‌రెడ్డి, ఆఫ్తాల్మిక్ అధికారి హరినాథ్ నెహ్రూ తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మురళి, సురేష్, కృష్ణ, సంతోష్, మీనా, శ్రీదేవి, నరేందర్, మల్లేష్, సుమలత, రేఖ, పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుకు సెలవులు

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** జిల్లా మార్కెట్ యార్డుకు వరుసగా నాలుగు రోజులు సెలవులు ఉన్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ, ఆదివారం గ్రహణకరి సందర్భంగా 5 నుండి 8 వరకు వరుసగా నాలుగు రోజులు సెలవు ఉన్నట్లు తెలిపారు. తిరిగి 9న మార్కెట్ యార్డులో య థావిధిగా లావాదేవీలు కొనసాగుతాయని, గమనించాలని కోరారు.

## బ్యాంకు సేవలపై అవగాహన

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లి :** వాణిజ్య శాస్త్రంలో భాగంగా బ్యాంకు సేవలపై అవగాహన కల్పించడానికి ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులను యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జక్రాన్‌పల్లి బ్రాంచ్ బ్యాంకుకు తీసుకెళ్లి వారి సేవలను అసిస్టెంట్ మేనేజర్ అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుధారాణి, అసిస్టెంట్ మేనేజర్ ఆకాష్, కంచర రవికుమార్, నాగేష్, సౌమ్య, జ్యోత్స్న, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో ఇటీవలి కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసం కాగా కాండ్లి ఎక్స్‌రోడ్డు నుండి గ్రామం వరకు మొరం పోసి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చారు.గ్రామస్తులు,పలువురు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ గ్రామ వీడిసి సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.